మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు..!

**ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ఏర్పాటు చేయాలి**

**ఇంట్రా పైప్‌లైన్ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి**

**మోడ్రన్ ధోబీ ఘాట్‌కు రూ.2 కోట్లు మంజూరు**

**జడ్చర్లలోని మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 12, ప్రభాతవార్త :** రానున్న వేసవికాలం దృష్ట్యా జడ్చర్ల పట్టణ ప్రాంతంలో, గ్రామాల్లో ఎక్కడ నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశించారు. జడ్చర్ల పందిరిగుట్ట మిషన్ భగీరథ వాటర్ ప్లాంటును సోమవారం జడ్చర్ల మిషన్ భగీరథ అధికారులు (ఇంట్ర మరియు గ్రిడ్) మున్సిపల్ అధికారులతో స్థానిక కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. రానున్న వేసవిలో నియోజకవర్గంలో ఎక్కడ తాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి అధికారులతో చర్చించారు. జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటింట తప్పనిసరిగా నల్లా కలెక్షన్ అందజేసి నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో అక్కడక్కడా జరగాల్సిన ఇంట్రా పైప్‌లైన్ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా విధానాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పట్టణంలో, గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ అధికారులు అక్కడ మహిళలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడారు. ఇంట్రా పైప్‌లైన్ పెండింగ్, ఇతర లీకేజీ పనులు 100 శాతం నల్ల కనెక్షన్లు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. జడ్చర్ల పట్టణంలో రెండు కోట్లతో మోడ్రన్ ధోబీ ఘాట్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బాలానగర్ మండల కేంద్రంలో జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించి, వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి, సంగీత నాటక అకాడమి మాజీ ఛైర్మన్ బాద్మి శివకుమార్, మహబూబ్‌నగర్ జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య, సర్పంచ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణిల్‌చందర్, మున్సిపల్ కమిషనర్ షేక్ అహ్మద్, బిఆర్ఎస్ నాయకులు రామ్మోహన్, నాగిరెడ్డి, జీనుగురాల సత్యం పాల్గొన్నారు.



మిషన్ భగీరథ మున్సిపల్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్లలో మిషన్ భగీరథ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని పర్యవేక్షించిన అదనపు కలెక్టర్..

**మక్తల్, మార్చి 13 ప్రభాతవార్త :** పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ కొరకు ఉపాధ్యాయులు పోటీపడ్డారు. ఉదయం నుండి ఓటు వేయడానికి ఉపాధ్యాయులు 125 మంది హాజరయ్యారు. వీరిలో 65 మంది మహిళలు, పురుషులు 60 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు మక్తల్ పట్టణంలోని బాలుర పాఠశాలలో ఉన్న 49వ ఓటింగ్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఆర్డీఓ రామచంద్రయ్య, డీఎస్పీ సత్యనారాయణలు పర్యవేక్షించారు. ఓటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ, ఎస్సై పర్వతాలు, నరెందర్‌లు జాగ్రత్తలు తీసుకుంటున్న తీరును పర్యవేక్షించారు. పోలింగ్‌బూత్ దగ్గర విధులు నిర్వ హించేందుకు ఉండడానికి టెంట్లు వేయక పోవడంతో చెట్లకింద, వాటర్ ట్యాంక్ కింద సిబ్బంది ఎండవేడికి తలదాచుకోవాల్సి వచ్చింది. జిల్లాస్థాయి అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సౌకర్యాలు కల్పించకపోవడంతో విమర్శలకు దారి తీసింది. విధి నిర్వహణలో ఉండే అధికారులకు కనీసం టెంట్లు వేయకపోవడం మంచినీటి వసతి కల్పించకపోవడంతో పోలీసులు, కిందిస్థాయి ఉద్యోగులు చెట్లకింద పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ కింద తలదాచుకున్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ చేసిన కూడా కనీసం సౌకర్యాలను ఆరా తీయలేకపోవడంతో విమర్శలకు తావిస్తుంది. ఓటింగ్ వేయడానికి వచ్చిన ఉపాధ్యాయులకు విధులు నిర్వహించే ఇతర సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల నియమావళిని పాటించలేదు. మక్తల్ పోలింగ్ బూత్‌కింద 135 మంది ఉపాధ్యా యుల ఓటర్ లిస్టులో పేర్లు నమోదయి ఉన్న అందులో రెండు పేర్లు డబుల్‌గా నమోదైనట్లు సమాచారం. సీఐ సీతయ్య, ఎస్సై పర్వతాలు, నరెందర్, తహసిల్దార్ తిరుపతయ్య, ఎంపిడిఓ సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న అనదపు కలెక్టర్

# ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు..

**జిల్లాలో 93.96 శాతం పోలింగ్ నమోదు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ వెల్లడించారు. జిల్లాలోని 1822 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 14 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 1712 మంది ఓటర్లు 93.96 శాతం పోలింగ్ జరిగినట్లు తెలియజేశారు. పురుషులు 1105 మంది, 607 మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యధికంగా తెల్కపల్లి పోలింగ్ కేంద్రంలో 97.30 ఓటింగ్ శాతం నమోదు, అత్యల్పంగా కోడేరు పోలింగ్ స్టేషన్‌లో 77.78 శాతం నమోదు అయ్యిందన్నారు. ఉదయాన్నే సి.సి కెమెరాల ద్వారా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు సకాలంలో సజావుగా ప్రారంభమయ్యాయా లేదా అని పరిశీలించిన కలెక్టర్ అనంతరం నాగర్‌కర్నూల్‌లోని పోలింగ్ కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెల్కపల్లిలోని జెడ్పీ హెచ్‌ఎస్‌లోని పోలింగ్ కేంద్రాన్ని, అచ్చంపేటలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాల్లో పర్యటించి ఓటింగ్ ప్రక్రియ, ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఏమైనా చాలెజింగ్ ఓట్లు నమోదయ్యాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారా. ఓటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తి అయినందున బ్యాలెట్ బాక్స్‌లను ఎస్కార్ట్ సహాయంతో హైదరాబాద్‌లోని రిసెప్షన్ సెంటర్‌కు భద్రంగా చేరవేసేందుకు పకడ్బందిగా ప్రణాళికలు చేసి తగు ఆదేశాలు జారీ చేశారు.




పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి...

**- విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు... - జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి16 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్‌జిల్లా పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఎవరైన మానసిక ఒత్తిడికి గురైతే 14416 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి మానసిక వైద్య నిపుణులతో సలహాలు, సూచనలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ప్రశాంత మనస్తత్వంతో పరీక్షలకు వెళ్లాలని సూచించారు. ఆత్మస్థైర్యం తనపై తనకు నమ్మకం కలిగి ఉండి ధైర్యంగా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలియజేశారు. విద్యార్థులు ఒక వేళ మానసిక ఒత్తిడి, ఓటమి భయం, జ్ఞాపకశక్తి సమస్యలు, భయాందోళనల వంటి సమస్యలు ఉంటే మానసిక వైద్య నిపుణుల ద్వారా సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా టోల్ ఫ్రీ నెంబరు 14416 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు టోల్ ఫ్రీని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.



జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎలక్షన్స్..

**వనపర్తి ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** వనపర్తిజిల్లాలో మహబూబ్‌నగర్ రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఉపాధ్యాయఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఆశీశ్‌సంగ్వాన్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలసందర్భంగా పట్టణంలోని పోలింగ్ సెంటర్ 29, 29/ఎ కేంద్రాలను జిల్లాఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏడుపోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఎలక్షన్ ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపిన కలెక్టర్ ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేందర్‌గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇంచార్జీ కలెక్టర్

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి..!

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 12, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ రవినాయక్ తెలిపారు. ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇంటర్మీడియట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలు నిర్వహించేందుకు 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 16 ప్రైవేట్, 16 ప్రభుత్వ కళాశాలల్లో ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 20,224 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వెల్లడించారు. అంతకముందు విద్యాశాఖ మంత్రి సబితా మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు జీవితానికి మలుపులాంటివని, అందుకే విద్యార్థిపై ఒత్తిడి ఉంటుందని, దాన్ని అధిగమించాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో మెడికల్ కిట్, వైద్యులతోపాటు, సరైన సమయానికి ఆర్టీసీ బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్ పరీక్షల విద్యా కమిషనర్ నవీన్‌మిట్టల్ మాట్లాడుతూ పరీక్షలు 9గంటలకు ప్రారంభంకానున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకునేలా చూడాలన్నారు. జీరాక్స్ కేంద్రాలు మూసిఉంచాలని ఆదేశించారు. స్టేట్‌లో మాదిరి జిల్లాలో కూడా మినీ కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల టెలీ మానస అనే హెల్ప్ లైన్‌ను కూడా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టెలీ మానస హెల్‌లైన్ నెంబర్ 14416కు డయల్ చేసి డిగ్రీ, ఇంజినీరింగ్, ఇతర పరీక్షలకు సంబంధించి వినియోగించుకోవచ్చని తెలిపారు. వీసీలో ఏఎస్పీ రాములు, జిల్లా ఇంటర్ అధికారి వెంకటేశ్వర్లు, డీపీవో వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో కృష్ణ అధికారులు పాల్గొన్నారు.

**ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు..!**

**జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త :** ఈనెల 15 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ మయాకర్ మిత్తల్ అన్నారు. సోమవారం ఉదయం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ఇంద్రారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సన్నద్ధతపై తీసుకున్న విడియో కాన్ఫరెన్‌లో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లుతో కలిసి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 8554 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందులో 4647 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్షలు రాయనుండగా 3907 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేసవికాలంలో పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు నిర్వహిస్తున్నందున విద్యార్థులు ఉదయం 8.30 గం.ల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసి బస్సులు నడిపే విధంగా డిఎం ఆర్టీసిని ఆదేశించారు. గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా ఉదయం, మధ్యాహ్నం పరీక్ష పూర్తయిన వెంటనే తిరిగి గ్రామాలకు చేరవేసే విధంగా రూట్ వారిగా అన్ని పరీక్ష కేంద్రాలకు బస్సులు నడపాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కరించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో నిరంతరం విద్యుత్ సౌకర్యం, సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. రాంమనోహర్‌రావు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, డిఎం ఆర్టీసి తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి

**ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి..**

**జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూరినత చేసినట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి తెలిపారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ నిర్వహణ విషయమై సోమవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇంటర్మీడియట్ అధికారులు, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వణ ఏర్పాట్లపై మాట్లాడుతూ సంబందిత శాఖ ల అధికారులతో జిల్లా స్థాయిలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించామని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వనపర్తి జిల్లాలో 26పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా జిల్లాలో మొత్తం 12945 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని కలెక్టర్ వెల్లడించారు. అన్ని సెంటర్లలో సీసీ కెమరాలు, ఇతర ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రైవేట్ కళాశాలలో కూడా సీసీ కెమరాల ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీ బస్సులు, 144 సెక్షన్, జిరాక్స్ సెంటర్స్ క్లోజ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అంతకు ముందు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థి జీవితానికి మలుపు లాంటివని అన్నారు. పరీక్షలు సమయంలో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని, అందువల్ల విద్యార్థులకు ఏర్పాట్ల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాలలో తాగు నీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాలను తీసుకెళ్లడం, తీసుకురావడంలో పూర్తి భద్రత, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ కిట్, వైద్యులతో పాటు, విద్యార్థులు సకాలంలో కేంద్రానికి వచ్చే విధంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమరాలు ఏర్పాటు చేయాలని, ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా యాజమాన్యాలు హాల్ టికెట్ ఇవ్వనట్లయితే విద్యార్థులకు సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు నేరుగా హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకునేందుకు గాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, హెచ్‌టీటీపీ://డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌బీఐఈ.సీజీజీ,గవర్నమెంట్.ఇన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అన్ని ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ విషయమే ప్రతి ఒక్కరు పూర్తి జాగ్రత్తగా ఉండాలని ఆమె కోరారు. రాష్ట్ర విద్యాశాఖ సెక్రటరీ, ఇంటర్ పరీక్షల విద్యా కమీషన్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు ఉదయం 9గంటల నుండి ప్రారంభం అవుతున్న దృష్ట్యా ముందుగానే ఆయా పరీక్ష కేంద్రాలకు ఆర్టీసీ తగినన్ని బస్సులు నడపాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వైద్యశాఖ తరుపున ఏఎన్ఎం తో పాటు, మెడికల్ కిట్ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిమిత్తమై రాష్ట్రస్థాయిలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందరి, 040-246010 లేదా 40-2465527 నెంబర్లతో కంట్రోల్ రూమ్ 24గంటలు పని చేసి విధంగా ఉంటుందని, ఏప్రిల్ 4వరకు ఇది పని చేస్తుందని, స్టేట్ కంట్రోల్ రూమ్ లాగానే జిల్లా స్థాయిలో కూడా మినీ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇదే కాక ఇటీవలె టెలిమానస అనే హెల్ప్ లైన్ ను కూడా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని టెలీ మానస హెల్ప్ లైన్ నెంబర్ 14416 కు కూడా ఫోన్ చేసి తెలియజేవచ్చని, ముఖ్యంగా డిగ్రీ, ఇంటనీరింగ్ ఇతర పరీక్షలు సంబంధించి కూడా టేలి మానసను వినియోగించుకోవచ్చని ఆయన వెల్లడించారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ తదితరులు మాట్లాడారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో ఏర్పాట్లను మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహణపై ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ బస్సులు 8గంటల లోగ పరీక్ష కేంద్రాలకు చేరుకోనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంటర్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ మార్చి-2023కు సంబంధించిన ఏమైనాసమస్యలు, సమాచారం కొరకు కింద చూపించిన కంట్రోల్ రూం కు ఫోన్ సమాచారం ఇవ్వగలరని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాకీర్ హుస్సేన్ తెలిపారు. డీఐఈఓ ఆఫీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ శ్రీనివాసులు డెక్, మెంబర్ ఫోన్:9440637893, బాలరాజు సెల్:9000864657 ఆఫీసు, విద్యార్థులకు ఏమైనా మానసిక ఒత్తిళ్లు, ఆందోళనలు ఉన్నట్లయితే మానసిక వైద్యుల ఈ టోల్ ఫ్రీ నెంబర్.టెలి మానస్ 14416కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, డీఐఈఓ రవీందర్, డీఎంహెచ్ఓ రవిశంకర్, ఆర్టీసీ, విద్యుత్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్, ఏఎస్పీ రాములు, ఇతర అధికారులు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్, అధికారులు



జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, జిల్లా అధికారులు

# ఇటిక్యాలలో 100శాతం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్..

**పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**


**ఇటిక్యాల, మార్చి 13 ప్రభాతవార్త :** రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం కొనసాగగా ఇటిక్యాల మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 38వ పోలింగ్ బూత్‌లో 54 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా మొత్తం ఉపాధ్యాయులు పోలింగ్ కేంద్రానికి హాజరై తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. దీంతో ఇటిక్యాల పోలింగ్ కేంద్రంలో 100 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 38వ పోలింగ్ కేంద్రాన్ని ఉదయం 9.30 గం.ల సమయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎన్నికల పోలింగ్ నమోదుపై అక్కడ ఉన్న సౌకర్యాలపై పోలింగ్ కేంద్రంలోని ప్రిసైడింగ్ అధికారి లక్ష్మినారాయణరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా ఓటుహక్కు నమోదు కార్యక్రమం కొనసాగేటట్లు చూసుకోవాలని రెవెన్యూ అధికారులను పోలీసులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు ఓటింగ్ కార్యక్రమం కొనసాగింది. పోలింగ్ కేంద్రం ప్రిసైడింగ్ అధికారిగా లక్ష్మినారాయణరెడ్డి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారిగా రవిందర్, ఓపిఓగా భరత్‌సింహ, సెక్టోరల్ అధికారిగా హనుమంతు, అబ్జర్వర్ తదితరులు విధులు నిర్వహించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ రాఘవ, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై గోకారి, ఎఎస్సై అయ్యన్న ఆరుగురు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి, అధికారితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## పద్మశ్రీ మొగులయ్యకు ఘన సత్కారం..

**కొత్తకోట, మార్చి 13 ప్రభాతవార్త:** కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని వ్యాఖ్యాన్ని నిదర్శంగా నిలిచిన పద్మశ్రీ కిన్నెర మొగులయ్య సోమవారం హైదరాబాద్ లోని పామాపురం గ్రామావాసి వారణాసి సుధాకరాచారి సత్కరించారు. మట్టిబిడ్డ గా 12మెట్ల అరుదైన కిన్నెర వాయింపులతో మెలుకువలు సాధించి బీమ్లా నాయకన సినిమాలో టైటిల్ సాంగ్ పాడి దేశ వ్యాప్తంగా అందరి మన్ననలు అందుకున్న మొగులయ్య ను కలవడం ఎంతో ఆనందాన్ని సంతోషానిచ్చిందని అన్నారు. పూర్వికులు నుండి వారసత్వంగా వస్తున్న అద్భుత కళలకు పట్టం కట్టి అడ్డంకులను అదిగమిస్తూ సామాన్య స్థాయి నుండి అసమాన స్థాయికి ఎదిగి బారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ అందుకోవడం స్ఫూర్తివంతమైన జీవితానికి నిదర్శనమని సుధాకర చారి కొనియాడారు.



మొగులయ్యను సన్మానిస్తున్న సుధాకరా చారి

# పోలింగ్ ప్రశాంతం..!

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 87.75 శాతం పోలింగ్ నమోదు**

**మహబూబ్‌నగర్‌ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 87.75 శాతం ఓట్లు పోలైనట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం 8 గం.లకు ప్రారంభమైందని, జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగలేదని, పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఆయన పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గం.ల వరకు జిల్లా వ్యాప్తంగా 64.32 శాతం పోలింగ్ నమోదు కాగా, సాయంత్రం 4 గం.లకు పోలింగ్ ముగిసే సమయానికి 87.75 శాతం పోలింగ్ నమోదైందని ఆయన వెల్లడించారు. కాగా సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఉదయం 9.30 గం.లకు జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోడరన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్పటివరకు జరిగిన పోలింగ్ శాతాన్ని పిఓ ద్వారా అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లను ఎస్పి నరసింహ సందర్శించారు. మహబూబ్‌నగర్‌లోని మాడ్రన్ హైస్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, జడ్చర్లలోని పోలింగ్ బూత్‌లు సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు.

## టీ డయాగ్నొస్టిక్స్‌లో దరఖాస్తులకు ఆహ్వానం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 12, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన జనరల్ దవాఖానలోని టీ డయాగ్నొస్టిక్ కేంద్రంలో రేడియాల జిస్ట్, రేడియోగ్రాఫర్, ల్యాబ్ మేనేజర్‌గా పని చేసేందుకు అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్ తెలిపారు. రేడియాలజిస్ట్ (1), రేడియోగ్రాఫర్(2), ల్యాబ్ మేనేజర్(1), పోస్టులు ఖాళీగా ఉన్నాయని, రేడియాలజిస్ట్ పోస్టులో పని చేసేందుకు ఎండీ రేడియాలజి, ఉత్తీర్ణులై ఉండాలని, ఎన్ఎంసీ, స్టేట్ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్టర్ అయి ఉండాలని తెలిపారు. ఈ పోస్టుకు ఎంపికైన వారికి నెలకు రూ.10000 వేతనం ఉంటుందన్నారు. రేడియోగ్రాఫర్ పోస్టులకు డిప్లొమా లేదా బీఎస్సీ రేడియోగ్రఫీ ఉత్తీర్ణులై ఉండాలని మమోగ్రామ్ శిక్షణ పొందిన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పోస్టుకు ఎంపికైన వారికి నెలకు రూ. 30000 వేతనం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ల్యాబ్ మేనేజర్ పోస్టుకు ఎంఎస్సీ (మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ) అర్హత ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 25సాయంత్రం 5గంటల వరకు మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన దవాఖాన సూపరింటెండెంట్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, మెరిట్ జాబితాను 31న ప్రచురించనున్నట్లు తెలిపారు. అనంతరం అభ్యర్థులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఏప్రిల్ 7వరకు పరిష్కరిస్తామని, ఏప్రిల్ 8న తుది జాబితాను ఎంపిక చేస్తామన్నారు. రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్ 2018 ప్రకారం మెరిట్ ఎంపిక ఉంటుందని వెల్లడించారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం విజయవంతం



**వెల్దండ, మార్చి 13 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్యలతో కలిసి డాక్టర్ ఉప్పల అకిల్ ప్రారంభిం చి 246 మంది రోగులకు పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉప్పల అకిల్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఎల్లప్పుడు అందుబా టులో ఉంటానని, ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ పేద ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ రాఘవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, అంతయ్య, నాయకులు శ్రీశైలం, పడకంటి వెంకటేష్, శ్రీను, జయరాం, ఆంజనేయులు, విజేష్‌నాయక్, శంకర్‌నాయక్, ఐలెన్, సతీష్, రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల్లో మెడికల్ క్యాంపు

**అలంపూర్, మార్చి 13 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. శశికళ ఆదేశాల మేరకు, రాజోలి మెడికల్ ఆఫీసర్ డా. మధుబాబు ఫస్ట్ ఎయిడ్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఉదయం 8 గం.ల నుంచి సాయంత్రం 4 గం.ల వరకు విధులలో ఉంటూ సెంటర్‌కు వచ్చిన వారికి ఓఆర్ఎస్ పాకెట్, మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్, ఎఎన్ఎం సువర్ణ, ఆశా వర్కర్లు, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## యాక్టివ్ అంగన్‌వాడి టీచర్లకు ప్రీస్కూల్‌పై అవగాహన కల్పించిన సిడిపిఓ దమయంతి



**పదర, మార్చి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రెండవ అంగన్‌వాడి కేంద్రంలో సోమవారం ఏగ్రేడ్ యాక్టివ్ అంగన్‌వాడి టీచర్లకు ప్రీ స్కూల్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ అచ్చంపేట ప్రాజెక్టు సిడిపిఓ దమయంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ దమయంతి మాట్లాడుతూ టిఎల్ఎం తయారు చేసి నెలవారి అంశాలు టైం టేబుల్ ప్రకార తయారు చేసి నెలవారి అంశాలు టైం టేబుల్ ప్రకారం ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు పిల్లలకు విద్య నేర్పించాలని ఆమె సూచించారు. ఈ శిక్షణ అనంతరం అంగన్‌వాడి కేంద్రాలలో ప్రిస్కూల్ టిఎల్ఎం ఉపయోగించి పిల్లల అభివృద్ధి స్థాయిలను మరింత మెరుగుపరచాలని ఆమె సూచించారు. వచ్చే విద్య సంవత్సరంలో అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలకు నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి నేర్పించాలని లక్ష్యంగా ఎంచుకోవడం జరిగిందని ఆమె సూచించారు. ఈ శిక్షణను సద్వినియోం చేసుకుని పిల్లలందరికి బేసిక్ వచ్చే విధంగా అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చడానికి కృషి చేయాలని సిడిపిఓ దమయంతి సూచించారు. కార్యక్రమంలో ఏసిడిపిఓ కమల, సూపర్‌వైజర్ సునిత, రాజేంద్ర, సువర్ణ, అంగన్‌వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు హాజరైన ఒక గెస్ట్..

**గండీడ్, మార్చి 13 ప్రభాతవార్త :** గండీడ్ మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఒకరు గెస్ట్ హాజరైనట్లు సోమవారం గండీడ్ ఎన్నికల అధికారి వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. గండీడ్ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో మొత్తం 119 మంది



ఉపాధ్యాయులు ఉండగా అందులో 23 మంది మహిళ ఉపాధ్యాయులు 95 మంది పురుష ఉపాధ్యాయులు తమ ఓటుహక్కును వినియోగించుకోవాల్సి ఉంది. కాగా సోమవారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో 95 మంది పురుష ఉపాధ్యాయులు 23 మంది మహిళా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కులను వినియోగించుకున్నారు.

## ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం...

**కల్వకుర్తి, మార్చి 13 ప్రభాతవార్త:** ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన జంగమ్మకు మంజూరైన రూ.38వేలు, బస్వయ్యకు మంజూరైన రూ.18వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు తన నివాసంలో సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్..

- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో టచ్‌లో ఉన్న ఇరుపార్టీల కౌన్సిలర్లు, నాయకులు..
- అసంతృప్తి నేతలకు కమలం గాలం..
- బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు, ఉద్యమకారులపై గురి..
- ఉద్యోగ సంఘాలు, కుల సంఘాల నేతలతో చర్చలు..
- మేఘారెడ్డి కి బీజేపీ ఎమ్మెల్యే టికెట్ పై రాయభారం..
- బెర్త్ ఖరారు అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుండి భారీగా బీజేపీ లో చేరికలు.?



అధికార బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామాలు చేస్తున్న వనపర్తి జడ్పీ చైర్మెన్, ఎంపీపీ లు, సర్పంచులు (ఫైల్)



కాంగ్రెస్ పార్టీకి రాజీనామాలు చేస్తున్న వనపర్తి కౌన్సిలర్లు (ఫైల్)

**వనపర్తి ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** అధికార బీఆర్ఎస్ పార్టీ, ప్రతిపక్ష కాంగ్రెస్ లోని అసంతృప్తి నేతలపై బీజేపీ కన్నేసింది. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు నేతృత్వంలో ఉద్యమకారులను ఒకతాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. దీనిలో భాగంగా వనపర్తి లో బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలైంది. తెలంగాణ ఉద్యమంలో ముందునిలిచిన వారికి ఇప్పుడు ఎలాంటి ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలను కాషాయదళంలోకి తీసుకునేందుకు భారీగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇటీవల రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పై పలు ఆరోపణలు గుపిస్తు బీఆర్ఎస్ కు పెద్దఎత్తున రాజీనామాలు చేసిన జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, ఎంపీపీ లు మేఘారెడ్డి, కిచ్చా రెడ్డి లు పెద్దమందడి మండలంలోని దాదాపు 8మంది సర్పంచులు, 5మంది ఎంపీటీసీ లు, సింగిల్ విండో డైరెక్టర్లు, వనపర్తి మండలం సవాయిగూడెం సర్పంచ్, ఘనపూర్ మండలంలోని సల్కలాపూర్ గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, మాజీ సింగిల్‌విండో చైర్మెన్ సత్యారెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి కి బీజేపీ నుండి వనపర్తి అసెంబ్లీ టికెట్ ఇస్తే బీజేపీ లోకి చేరేందుకు సిద్దంగా ఉన్నట్లు బీజేపీ నేతలకు సంకేతాలు పంపించినట్లు తెలుస్తుంది. వీరితో పాటు ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నలుగురు కౌన్సిలర్లతో పాటు మరికొందరు కాంగ్రెస్ ముఖ్య నాయకులు మేఘారెడ్డితో టచ్ లో ఉన్నట్లు తెలుస్తుంది. మేఘారెడ్డి కి బీజేపీ టికెట్ కన్ఫామ్ అయితే నియోజకవర్గంలో పెద్దఎత్తున అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి మేఘారెడ్డి వర్గంలోకి చేరేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కొందరు కౌన్సిలర్లు సోషల్ మీడియాలో మేఘారెడ్డి ని బలపరుస్తూ పోస్టులు కూడా పెట్టడం చర్చనీయాంశం అయింది. ఇదిలా ఉంటే జాయింట్ కలెక్టర్ హోదా లో ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓ ఉద్యోగితో కూడా కాషాయం నేతలు సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తుంది. అధికార పార్టీకి చెందిన మరికొంత మంది కౌన్సిలర్లకు కాషాయపు కండువా కప్పేందుకు బీజేపీ నాయకులు రాష్ట్ర స్థాయి అధినాయకత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తుంది. దాంతో పాటు జిల్లా కేంద్రంలోని కొంతమంది ఉద్యోగ జేఏసీ నేతలు కూడా బీజేపీ నేతలతో టచ్ లో ఉన్నట్లు తెలుస్తుంది. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ని ముందుండి నడిపించిన నేతలకు కూడా ప్రస్తుతం అధికార పార్టీలో ప్రాధాన్యత కరువైన నేపథ్యంలో చాలా మంది నేతలు ప్రభుత్వం నుండి ఏదో ఒకటి ఆశించిన ఫలితం లేకుండా పోవడం వారిలో తీవ్రమైన నిరాశ కలిగించింది. ఇటీవల తమ పదవులకు రాజీనామ చేసిన జడ్పీ చైర్మెన్, ఎంపీపీ లు, సర్పంచులు, సింగిల్‌విండోలు, మాజీ సర్పంచులు ఏ పార్టీలో చేరుతారు అనే ఉత్కంఠ నియోజకవర్గంలో పెద్దఎత్తున నెలకొంది. వారు ఏ పార్టీలో చేరితే ఆ పార్టీలోకి వలసలు పెరిగే అవకాశం బారీగానే ఉన్నట్లు తెలుస్తుంది. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, వనపర్తి బీజేపీ చేరికలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించినట్లు తెలుస్తుంది.

## ప్రతి గడపకు హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:**ఏఐసీసీ మరియు పీసీసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా తిమ్మాజిపేట మండలం గోరిట గ్రామంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రను మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడు లేనటువంటి, ఎప్పుడు చూడని కనీ, విని ఎరుగని విధంగా రాహుల్‌గాంధీ చేపట్టినటువంటి భారత్ జోడో పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయేటటువంటి యాత్ర అని పేర్కొన్నారు. దేశంలో విభజించి పాలించే ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరితో ప్రేమ, స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి జీవించి దేశ ప్రజలందరు ఏకతాటిపై నడవాలని రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపట్టారన్నారు. భారత్ జోడో పాదయాత్ర యొక్క ఉద్ధేశాన్ని ప్రజలకు తెలియజేసేలా హాత్ సే హాత్ జోడో అభియాన్ అని ప్రతి వీధికి, ప్రతి ఇంటికి, ప్రతి గడపకు తెలియజేసేలా కార్యక్రమాన్ని ప్రారంభించాలని మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు గ్రామంలో అంబేద్కర్, వివేకానంద, చత్రపతి శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో నాగం జనార్ధన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో నాగం జనార్ధన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

## ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం...

**- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, ఎస్పీ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:**మార్చి 15 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఉదయం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరి నవీన్ మిట్టల్, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సన్నద్ధతపై తీసుకున్న వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, ఎస్పీ.కె.మనోహర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 13303 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందులో 7112 విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్షలు రాయగా, 6191 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు 8.30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకువాలన్నారు. అన్ని రూట్‌లలో ఆర్టీసీ బస్సులు నడిచే విధంగా డీఎంను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కరించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లుతెలిపారు. 08540-230201 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్ రాజశేఖర్, ఆర్టీసీ డీఎం, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

## చెంచు పెంటల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

**చెంచు పెంటల ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:**చెంచు పెంటల్లో నివసించే వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. సోమవారం బల్మూర్ మండలం రామగిరి చెంచుగూడెం ఆరోగ్య ఉప కేంద్రంలో చెంచులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య శిబిరంలో చేస్తున్న వైద్య పరీక్షలు, వైద్య చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా చెంచులకు మలేరియా, క్షయ, హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వీటితో పాటు బి.పి, షుగర్ పరీక్షలు చేసిన తగిన వైద్యం చేస్తున్నట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుధాకర్‌లాల్ తెలిపారు. గర్భిణీలకు ఎఎన్‌సి నమోదు, గైనకాలజిస్ట్ ద్వారా వైద్యం చేయించడం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు సైతం నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం చేయిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 57 ఓ.పి.లు వచ్చాయని, 34 మందికి రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపిచనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెంచుగూడెంలో నివసిస్తున్న వారి ఆరోగ్య సమస్యలు ఎమైనా ఉన్నాయా ముందే తెలుసుకొని మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిని ఆదేశించారు.

అనంతరం రామగిరి చెంచుగూడెం మహిళలు తమకు మరుగుదొడ్లు లేకపోవడం వల్ల బహిర్భుమికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఎంపీడీఓతో మాట్లాడి అవసరం ఉన్న ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కిష్టియానాయక్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుధాకర్‌లాల్, వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.



చెంచు పెంటల్లో మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



వైద్య శిబిరంలో వైద్యులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు..

**కొత్తకోట, మార్చి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని భూత్కూర్ గ్రామంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆ గ్రామంలో కవిత జన్మదినం సందర్భంగా రైతులకు, విద్యార్థులకు, అధికారులకు స్వీట్లు, పండ్లు జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మైనిక పంపిణీ చేశారు.



## శిక్షణ తరగతులకు పాన్‌గల్ ఎంపీడీఓ..

**పాన్‌గల్, మార్చి 13 ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సర్పంచులు, అధికారుల కోసం పంచాయితీరాజ్ శాఖ నిర్వహించిన శిక్షణ తరగతు లలో పాన్‌గల్ ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. సోమవారం హైదరాబాద్ లో విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించిన శిక్షణ తరగతులకు వనపర్తి జిల్లాలోని కొందరు సర్పంచులు, అధికారులకు మాత్రమే అవకాశం లభించగా అందులో పాన్‌గల్ ఎం పీడీఓకు శిక్షణ తరగతులలో చోటు లభించడం విశేషం. ఈ శిక్షణ తరగతులలో గ్రామాల అభివృద్ధి మౌలిక సదుపాయాలు, బాలల హక్కులు, గ్రామీణ ప్రజల జీవన విధానం, ప్రజాస్వామ్య పు విలువలు, రాజ్యాంగ పరిరక్షణ తదితర అంశాలపై శిక్షణ పొందినట్లు ఎంపీడీఓ తెలిపారు.



## చికిత్స పొందుతున్న మృతురాలికి ఆర్థికసాయం..



**వెల్దండ, మార్చి 13 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని చల్లపల్లి గ్రామానికి చెందిన కొమ్ము మాధవి అనారో గ్యంతో బాధపడుతూ మృతి చెం దారు. ఆర్థిక ఇ బ్బందులు తోడ వడంతో వైద్య ఖర్చులకు గాను సోమవారం మాదిగల ఐక్య వేధిక ఆధ్వర్యంలో చికిత్స పొందుతు న్న మాధవికి రూ.58వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్ర మంలో ఐక్య వేధిక నాయకులు జయప్రకాష్, నక్కరకంటి శ్రీనివా సులు, దార్లకుమార్, మీసాల అంజయ్య, కొయ్యల పుల్లయ్య, శేఖ ర్, సామేల్, జంగయ్య, వెంకటేష్, కిష్టాలు, రామస్వామి, చంద్రశేఖర్, జగన్, జగదీశ్వర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అంతర్గత సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**వెల్దండ, మార్చి 13 ప్రభాతవార్త:**మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో రూ.5లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కొంగళ్ల జయమ్మ, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్యలు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. కార్యక్రమంలో పడకంటి వెంకటేష్, కృష్ణయ్య, యాదయ్య, రాఘవేందర్, సుధీర్, బాలకృష్ణ, జగదీష్, ఐలెన్, ఆంజనేయులు, సతీష్, రామకృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శ



**వెల్దండ, మార్చి 13 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని కేస్లీతాండకు చెందిన పవణ్, పల్గుతాండకు చెందిన కేశ్యనాయక్ కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్ పరామర్శించి బాధిత కుటుంబాలు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి లక్ష్మణ్‌నాయక్, బీఎంసీ చైర్మన్ శ్రీనునాయక్, అమర్‌సింగ్, లాల్‌సింగ్, రమేష్‌యాదవ్, రాజేందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన చిన్నరాజమూర్ కాంగ్రెస్ నాయకులు



**దేవరకద్ర,మార్చి 13 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం నాగారంలో ఆదివారం రాత్రి చిన్నరాజమూర్‌కు చెందిన కాంగ్రేస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్ యాదవ్ సమక్షంలో వారంతా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికి పార్టీ కండువాలు కప్పి శ్రీకాంత్‌యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి,ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసినఅభివృద్ధినిచూసి వారంతా బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు శ్రీకాంత్ యాదవ్ తెలిపారు.చిన్నరాజమూర్‌లో కాంగ్రేస్‌పార్టీకి చెందిన గొల్ల వెంకటయ్య,అంజనేయులులతో పాటు దాదాపు 10 మంది పార్టీలో చేరడం జరిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం పిఏసిఎస్ చైర్మెన్,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడులతో పాటు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,మార్చి 13 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 6 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.6319 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6240 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## వ్యాపారవేత్త పార్వతయ్యశెట్టి మృతి



పార్వతయ్యశెట్టి(ఫైల్)

**దేవరకద్ర,మార్చి 13 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం సాయంత్రం ప్రముఖ వ్యాపారవేత్త, తిరుమల ఫర్టిలైజర్ యజమాని కొండ పార్వతయ్యశెట్టి మృతి చెందారు. గుండెపోటు కారణంగా ఆయన ఇంట్లోనే తుదిశ్వాస విడిచారు. మృతుడికి కొడుకు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు,ప్రజాప్రతినిధులు పరామర్శిం చారు. మంగళవారం ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

## మన్యంకొండ అలివేలుమంగతాయారు దేవస్థానం హుండీ లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**దేవరకద్ర,మార్చి 13 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ అలివేలుమంగతాయారు దేవస్థానం హుండీ ఆదాయం రూ.9లక్షల10వేల443ల ఆదాయం వచ్చింది. ఉత్సవాలు ముగియడంతో సోమవారం అలివేలుమంగతాయారు దేవస్థానం హుండీని లెక్కించారు. దీంతో ఈ ఆదాయం వచ్చింది. ఈ హుండీ లెక్కింపులో కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూదన్‌కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు,ఇన్స్‌పెక్టర్ వీణాధరి,పర్యవేక్షకుడు నిత్యానందచారి,శ్రీనివాస్‌గౌడ్,మాజీ పాలకమండలి సభ్యులు కురుమయ్య, శ్రీనివాసులు,చిన్నయ్యగౌడ్,కిన్నెరశేఖర్,నిరంజన్‌చారి,వెంకటేష్,సువర్ణ,అపర్ణరెడ్డి,రాజేందర్‌రెడ్డి, నరసింహ్ములు, ఏపిజివిబి బ్యాంక్ మేనేజర్ గోవిందరెడ్డి, చెన్నకేశవులు,రాఘవాచారి,రమ్య,గౌరి,సత్యసాయి సేవాట్రస్ట్ సభ్యులు, దేవస్థాన ం అర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**దేవరకద్ర,మార్చి 13 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రాశాతంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 28 ఓట్లకు గాను 26 మంది ఓటు వేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు తగుఏర్పాట్లు చేశారు. పోలీసులుగట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు.

**పోలింగ్ సరళిని పరిశీలించిన బిజెపి నేత శాంతకుమార్...**

దేవరకద్రలో సోమవారం ఉపాధ్యాఎమ్మెల్సీ ఎన్నికల సందర్బంగా స్థానిక పాత బస్టాండు వద్ద బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్ పరిశీలించారు. ఈ సందర్బంగా పార్టీ మండల నాయకులను అడిగి అన్ని విషయాలు తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కోశాధికారి రథంగుపాండురెడ్డి,జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు కొండ అంజన్‌కుమార్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న డిపిఓ మురళి

**ఉట్కూర్,మార్చి 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పాతపేట ఉర్దూ భవన్ దగ్గర కంటి వెలుగు శిబిరాన్ని డిపిఓ మండల స్పెషలాఫీసర్ మురళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని చిన్నవారు,పెద్దవారు అందరు కంటి పరీక్షలు చేసుకోవాలని కంటి పరీక్ష చేసిన తర్వాత వారికి కావలసిన కళ్లజోళ్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని ప్రజలకు సూచిస్తున్నామని ఇప్పటివరకు 4120మంది పరీక్షలు చేసుకున్నారని తెలిపారు. ఆయన వెంట డాక్టర్, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శి సుమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ఉట్కూర్,మార్చి 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ దగ్గర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగావైద్య శిబిరం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్ అధ్యక్షులు వై. జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు ఎస్‌విఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని దీన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రోగ్రాంలయన్ చైర్మన్ సర్పంచ్‌రెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథగా లయన్ హరి నారాయణభట్టాడ్, లయన్ రమేష్‌రావు, లయన్ కార్యదర్శి దొబ్బలి హనుమంతు, కోశాధికారి లయన్ జయప్రకాష్‌రెడ్డి, లయన్స్ సభ్యుల ఆధ్వర్యంగా ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చే ప్రజలు తెల్ల రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు తీసుకురావాలని ఇందులో చిన్న పిల్లల వ్యాధిని నిపుణులు స్త్రీ వ్యాధి నిపుణులు కంటి వైద్య నిపుణులు శస్త్ర చికిత్స నిపుణులు అందరు వస్తారని ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు.

# పాత బస్టాండ్ ఓపెన్ చేయండి

- ఎవరి ఒత్తిడితో చైనా బజార్ తీయడం లేదు?
- ఐక్య వేదిక ధర్నా చేయడంతో ఓపెన్ చేస్తానన్న హామీ ఎక్కడ పోయింది?
- పాత బస్టాండ్ ఓపెన్ చేసి మంత్రి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి: అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



బస్ డిపో ఎదుట ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

**వనపర్తి టౌన్,మార్చి 13 ప్రభాతవార్త:** మంత్రి పాతబస్టాండ్ ఓపెన్ చేయదని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి ఒత్తిడితో చైనా బజార్ తీయడం లేదని, ఐక్యవేదిక ధర్నా చేయడంతో ఓపెన్ చేస్తానని మీ హామీ ఎక్కడ పోయిందని ఆయన అన్నారు. త్వరగా ఓపెన్ చేయకపోతే అచల పక్ష ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో పలు పోరాటాలు చేసి ప్రజల ఆస్తులు రక్షిస్తూ ఆక్రమణలు వెలికితీస్తూ చేస్తున్న, అక్రమాలను ఎండగడుతూ ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ రాజకీయాలకు దూరంగా ఉంటూ ప్రజల క్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. పాత బస్టాండ్‌ను రీఓపెన్ చేయాలని పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేయడా స్పందించిన మంత్రి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్‌ను పంపి అతి త్వరలో పాత బస్టాండ్ ను ఓపెన్ చేస్తామని మాట ఇచ్చారు కానీ ఆ తరువాత కొన్ని పేదల షాపులు మాత్రమే తీసివేసి, కార్పోరేట్ సంస్థ అయిన చైనా బజార్ ను మాత్రం కొందరి ఒత్తిడితో అలానే ఉంచారని, దాన్ని తీసివేస్తే పాత బస్టాండ్ ఓపెన్ చేయడానికి వీలు ఉంటుందని,బస్సులు లోపలి నుండి బయటకు వెళ్లే విధంగా రోడ్డు వేసి అక్కడ ఉన్న చిరు వ్యాపారులకు అక్కడే డబ్బాలు ఏర్పాటు చేసి ఇవ్వాలని, చాలా సంవత్సరాలుగా వాటిపైనే బతుకుతున్న అక్కడే ఉన్న చిరు వ్యాపారులకు రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం బస్ డిపో ముందు ధర్నా చేయడం జరిగింది. వెంటనే స్పందించిన డీఎం ఫోన్‌లో మాట్లాడుతూ రేపు మహబూబ్‌నగర్‌లో మీటింగ్ ఉందని దాంట్లో మాట్లాడి ఒక నెలలోగా ఓపెన్ చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. అయితే ఎట్టి పరిస్థితుల్లో పాత బస్టాండ్ ఓపెన్ చేసి మంత్రి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరుతూ డీఎంకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అచల పక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు వెంకటేష్, స్వేచ్ఛ జేసీ రాష్ట్ర కోకన్వీనర్ బొల్లి ఆడమ్ రాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విష్ణువర్ధన్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెంటెపల్లి రాములు, రాములు, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, సీపీఐ రమేష్, వైఎస్ఆర్‌టీపీ జిల్లానాయకులు బొల్లిపల్లి సతీష్, నందిమల్ల బాలరాజు,గిరిజన సంఘం నాయకులు సూర్య నాయక్, వనపరినత అభివృద్ధి ఫోరం నాయకులు శ్రీనివాసులు, రాయినిపేట నాగరాజు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం కృషితో అభివృద్ధి చెందాలి

- మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఖాజ



వంటలను పరిశీలిస్తున్న అధికారులు

**అమరచింత,మార్చి 13 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది మహిళలు స్వయం కృషితో ఆర్థిక అభివృద్ధి చెందాలని అమరచింత మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఖాజ మహిళలను కోరారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం అమరచింత మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు వంట పోటీలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అనేకసంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అందులో భాగంగానే మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వంటల పోటీలు నిర్వహించామని ఆయన తెలిపారు. మహిళలు వండి తీసుకొని వచ్చిన వంటలను ఆత్మకూర్, మార్కెట్ చైర్మెన్ ఎస్.ఎ.రాజు, కౌన్సిలర్లు, విజయరాములు, మంగలావణ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా కోఆర్డినేటర్ యువరాజ్, మహిళలు పాల్గొన్నారు.

# మార్చి చివరి నాటికి మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలి

- వనపర్తి జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్



సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**వనపర్తి ప్రతినిధి,మార్చి 13 ప్రభాతవార్త:** మార్చి చివరి నాటికి మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లోని పనులు పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ లో కలెక్టర్ ఛాంబర్‌లో మన ఊరు మనబడి కార్యక్రమం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 56 పాఠశాలల్లో సీసీ రోడ్డు పనులు, కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్లు, ఫ్లోరిర్ లెవెల్, టాయిలెట్స్ పనులు ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని అన్నారు. పూర్తి అయిన పాఠశాలల్లో పెయింటింగ్ పనులు 20లోపు పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ పనులు ఈ నెలాకారులోపు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఈఓ రవీందర్, డీఆర్‌డీఓ నరసింహులు, పీఆర్ ఈఈ మల్లయ్య, ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత వైద్యశిబిరం

**గ్రామీణ ప్రాంతాలకు వైద్యసేవలు విస్తరించాలి: జడ్పీటిసి విజయ్‌భాస్కర్‌రెడ్డి**



మాట్లాడుతున్న మండల జడ్పీటిసి సభ్యుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి

**కోయిల్‌కొండ,మార్చి 13 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని డా. వివేక్ తెలిపారు. గ్యాస్ట్రో, లివర్, ఎండోస్కోపి సెంటర్ మహబూబనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మండల జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బి. కృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు వైద్యసేవలు విస్తరించాలని వారు ఈ సందర్భంగా సూచించారు. ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన డా.వివేక్ బృందాన్ని వారు అభినందించారు. కడుపులో మంట, అల్సర్,మలబద్దకం, కడుపునొప్పి, తదితర రోగాలకు ఎలాంటి ఆపరేషన్ లేకుండా ఎండోస్కోపి ద్వారా వైద్య చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భీమ్‌రెడ్డి,ఎంపిటిసిలు జగన్‌గౌడ్, ఆంజనేయులు యాదవ్, సర్పంచ్‌లు మైబు, ఆంజనేయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటిసి

## విద్యాశాఖ కార్యాలయంపై మిట్టమధ్యాహ్నం వెలుగుతున్న బల్బు!



విద్యాశాఖ కార్యాలయంలో మిట్ట మధ్యాహ్నం వెలుగుతున్న లైటు

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 13 ప్రభాతవార్త:** జిల్లాలోని మక్తల్ మండల కేంద్రంలో ఉన్న ఎంయుపిఎస్ విద్యాశాఖ అధికారి కార్యాలయంపై మిట్ట మధ్యాహ్నం కూడా విద్యుత్ బల్బు వెలుగుతూనే ఉంది. విద్యుత్ వినియోగంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. మరీ ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అధికారులు ఇక్కడికి వస్తున్నారని తెలిసినా కూడా విద్యాశాఖ అధికారులు, సిబ్బంది విద్యుత్ వినియోగంపై నిర్లక్ష్యం వహిస్తు న్నారనడానికి ఉదాహరణ మక్తల్ విద్యాశాఖ అధికారి కార్యాలయంపై వెలుగుతున్న బల్బు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**మూసాపేట,మార్చి 13 ప్రభాతవార్త:** మూసపేట మండల పరిధిలోని తుంకిల్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఎంఈఓగా శ్రీరామ్, ప్రధానోపాధ్యాయుడిగా పి. తేజవంత్‌లు విధులు నిర్వహించగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బి. సాయిప్రియ, రెండో బహుమతి పి.రాము, బి.సిద్ధార్థ మూడోబహుమతి, ఎన్. మాధవిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, ఎస్ఎంసి చైర్మన్ రాములు,ఉపసర్పంచ్ శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## హామీలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు




రోడ్డుపై ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**వనపర్తి టౌన్,మార్చి 13 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి గోకం వంశీ విమర్శించారు. మంగళవారం రాజీవ్ చౌక్ లో విద్య అమలు పట్ల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయడం లేదని అన్నారు. ఫీజునియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేయడం లేదని విమర్శించారు. విద్య హక్కు చట్టాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు. కేజీ టు పీజి విద్య మాటలకే పరిమితంఅయ్యిందని ఎద్దేవ చేశారు. ప్రాథమిక పాఠశాలను మూసి వేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల భర్తీలో నిర్లక్ష్యం జరుగుతుందని తెలిపారు. కార్పోరేట్లకు కొమ్ముగాస్తున్నారని విమర్శించారు. ఆత్మహత్యలు చేసుకున్న విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయడం లేదని అన్నారు. విద్యకు 30% నిధులు కేటాయిం చాలని అన్నారు. నామమాత్ర కేటాయింపులు సరికాదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యను కాషాయీకరిస్తున్నదని, భగవద్గీత శ్లోకాలను పాఠ్యాంశాల్లో చేర్చడం లౌకిక తత్వానికి విరుద్ధమని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు పవన్, మధు, ఓం, ఉపేందర్,వంశీ, మహేందర్,భానుసాగర్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**వీపనగండ్ల,మార్చి 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెంబర్ 33లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓటర్లు 59మంది పట్టభద్రులు ఉండగా 55మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీపాదు తెలిపారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ పద్మావతి, డీఎస్పీ ఆనంద్ రెడ్డి పర్యవేక్షించారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



ఓటు హక్కును వినియోగించుకున్న ఉపాధ్యాయులు

**మూసాపేట,మార్చి 13 ప్రభాతవార్త:** మూసపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి అడ్డాకల్, మూసాపేట్ ఎమ్మె ల్సీ ఎన్నికల సెంటర్‌ను మూసపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. సోమవారం 35 ఓట్లకు గాను 30 మంది ఉపాధ్యాయులు తమ ఓటుహక్కును వినియో గించుకున్నారు.ఓటింగ్ జరుగుతున్న ప్రదేశంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కంటివెలుగు కార్యక్రమం ప్రారంభం



కంటి వెలుగు ప్రారంభిస్తున్న వైస్ ఎంపిపి

**మూసాపేట,మార్చి 13 ప్రభాతవార్త:** మూసాపేట్ మండల పరిధిలోని నందిపేట్ గ్రామంలో వైస్ ఎంపిపి రవింద ర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించారు. కంటివెలుగు కార్యక్రమం సోమవారం నుండి 20వ తేదీ వరకు గ్రామంలో కొనసాగుతుందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి రవిందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటమ్మ, ఇంఛార్జి సర్పంచ్ బోయశేఖర్, ఉపసర్పంచ్ శాంతమ్మ, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్‌రాములు, రాజేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి,మహేష్,అంగన్‌వాడి టీచర్ వెంకటమ్మ, ఎఎన్ఎం ఎల్లమ్మ, రేవతి, డాక్టర్లు, వార్డు సభ్యులు అలివేలమ్మ, రాములు, గోవిందమ్మ, పద్మమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ అభ్యర్థి చల్లా వెంకటరామిరెడ్డిని, మంత్రి నిరంజన్‌రెడ్డిని**

## కలిసిన ఢిల్లీ అధికార ప్రతినిధి మంద





**ఇటిక్యాల, మార్చి 13 ప్రభాతవార్త:** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డినిఎమ్మెల్యేలకోటాకింద ఎమ్మెల్సీ అభ్యర్థిగా ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రకటించగా ఇందులో ఈనెల 9వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు.ఈసందర్బంగా సోమవారం హైదరాబాద్‌లోని చల్లా క్యాంపు కార్యాలయంలో ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగ న్నాథం, అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్ మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చల్లా వెంకట్రాంరెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ ఎమ్మెల్సీగాఎన్నిక కావడంవల్లవచ్చే ఎన్నికల్లోఅలంపూర్ నియోజకవర్గంలో బి.ఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని మీ నాయకత్వంలో మరోసారి గులాబి జెండా ఎగురవేయడం ఖాయమని అలంపూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షిం చారు .చల్లా వెంకట్రాంరెడ్డికి వారు వివరించారు. అంతేకాక కొన్ని రోజుల కిందట శస్త్ర చికిత్స చేయించుకున్నరాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి నిరంజన్‌రెడ్డిని హైద్రాబాద్‌లోని వారి నివాసంలో ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం,అలంపూర్ బిఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్ కలిసి పరామర్శించారు.

## దగ్గరలో కాల్వ ఉన్న ఫలించని రైతుల ఆశలు



ఎండిపోయిన వరి చేనును పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

**వనపర్తి టౌన్,మార్చి13 ప్రభాతవార్త:** వనపర్తి మండలం చిమనగుంటపల్లిలో యాదిరెడ్డి అనే రైతు వరి చేనును వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వర చారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా పరమేశ్వర చారి మాట్లాడుతూ యాదిరెడ్డి అనే రైతు సర్వే నెంబర్ 273లో 2 ఎకరాల వరి నాటడంజరిగిందని నాటిని 20రోజులకు ఎండిపోయిన నాటిన వరి చేను నీరు లేక వదిలేయడం జరిగిందని ప్రభుత్వ అధికారులు స్పందించి రైతు యాదిరెడ్డి కి నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా బుద్దారం నుండి ఏనుగుంటకు నీరు వచ్చే కాల్వ ఉన్న చిన్న కాల్వలు లేక నీరు రాక రైతులు చాలా మంది ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.బుద్దారం నుండి వచ్చేనీటి కాల్వకు పిల్ల కాల్వలను నిర్మించాలని, అదే విధంగా కోట్లకుంట నింపాలని కోట్లకుంట నింపినతో సుమారు 40మందిరైతులు పంటలు వేసుకోవడానికి వీలవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన అధికారులు స్పందించి నీటి వృథా కాకుండా కుంటలను నింపాలని రైతు సంఘం డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు యాదిరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, వెంకటయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన ఆధ్వర్యంలో ఘనంగా కవిత్రి ముల్లమాంబ జయంతి

**వనపర్తి టౌన్,మార్చి 13 ప్రభాతవార్త:** కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో కవిత్రి ముల్లమాంబ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ నరేందర్ కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు పరుశురామ్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా మాజీ జిల్లా అధ్యక్షుడు పరుశురాం మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని తెలుగులో అనువదించినటువంటి మహిళామూర్తి మల్ల పవిత్రి అని తెలిపారు. పురుషులకు సమానంగా 16వ శాతాబ్దంలో ఒక నిరుపేద కుటుంబంలో పుట్టినటువంటి ముల్ల మామగారు చిన్నప్పటి నుంచి రామునియొక్క భక్తి పారవశ్యంతో నా యొక్క తెలుగులో అనువాదం చేయాలని నిర్ణయించుకున్నారు మొల్ల కవిత్రి జయంతి రామయాణాన్ని తెలుగులో అనువదించి సమాజానికి కీర్తి ప్రతిష్టలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సంఘం పట్టణ అధ్యక్షుడు గుణగంటి తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి, సంఘం మెంబర్లు బి.తిరుపతయ్య,బి.నరసింహ,ఎస్.నరేష్, బి.సతీష్ కుమార్, జీ.నరేందర్,బి.చిన్న, జీ.పవన్, కె.చింటు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న శాలివాహన సంఘం సభ్యులు

## పోలింగ్ సరళిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**నారాయణపేట ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** మరికల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పోలింగ్ బూత్ నం. 48 లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ఆర్ఐ పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి తనయుడు కృష్ణారెడ్డి తనయ హేమంతలు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వివేకవర్ధన్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి బీసం రవికుమార్, పెద్దకడుమూర్ శ్రీనివాస్‌లు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



కొత్తకోటలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ రక్షిత కె మూర్తి, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి

**వనపర్తి క్రైమ్, మార్చి 13 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న వనపర్తి జిల్లా కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను, కొత్తకోట పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, దీనికి 80మంది పోలీస్ సిబ్బంది తో విధులు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి తెలిపారు.

**వీపనగండ్ల, మార్చి 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెంబర్ 33లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓటర్లు 59మంది పట్టభద్రులు ఉండగా 55మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీపాదు తెలిపారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ పద్మావతి, డీఎస్పీ ఆనంద్ రెడ్డి పర్యవేక్షించారు.

## దొడగుంటపల్లిలో శివాలయం కోసం భూమి పూజ చేసిన గ్రామస్తులు



గుడి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

**పెద్దమందడి, మార్చి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో సోమవారం దాతల సహకారంతో నూతన శివాలయం దేవాలయం కోసం భూమిపూజ గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి నిర్వాహకులు మాట్లాడుతూ శివాలయం గుడి నిర్మాణానికి గ్రామ ప్రజలు అందరు సహకరించాలని వారు అన్నారు. శివాలయం నిర్మాణం కోసం వేదమంత్రాలతో భూమిపూజ నిర్వహించారు. గుడి నిర్మాణం కోసం డ్రిల్లింగ్ బోర్ కూడా వేయించారు. త్వరలోనే గుడి నిర్మాణాన్ని చేపట్టి త్వరలోనే పూర్తి చేస్తామని గుడి నిర్వాహకులు అన్నారు. గుడి నిర్మాణానికి అందరు సహకరించాలని వారు కోరారు.

## మహారాష్ట్రలో షిర్డీ సాయిబాబాను దర్శించుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు



షిర్డీ సాయిబాబాను దర్శించుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

**వనపర్తి ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర క్రీడలు, ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బీరం హర్షవర్దన్ రెడ్డి సోమవారం సాయంత్రం మహారాష్ట్రలోని శిరిడి సాయిబాబ ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, నిర్వహకులు మంత్రుల బృందానికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ సంప్రదాయాలతో సత్కరించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ కొమ్ముగోని శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి



కవయిత్రి మొల్ల చిత్ర చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, మార్చి 13 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో తొలి తెలుగు మహా రచయిత్రి మొల్ల 583వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ ఆస్థానకవుల్లో మొల్ల, తెనాలి రామలింగడు సమకాలీకులని వెల్లడిస్తున్నాయి. 16వ శతాబ్దికి చెందిన ఏకామ్రనాథుడనే చరిత్రకారుడు తన ప్రతాపచరిత్రలో మొల్లను పేర్కొన్నాడని అన్నారు. ఆమె తిక్కన సోమయాజీకి, భాస్కరునికి, ప్రతాపరుద్రునికి సమకాలీనురాలు కావచ్చును కూడా అన్నారు. ఈమె కులావంశ సంజాత ఇంటి పేరు ఆతుకూరివారి, కులాన్ని బట్టి కుమ్మరి మొల్ల అని వ్యవహరించబడుతుందని అన్నారు. మొల్ల రచన ఆనాటి పద్ధతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా ఉండేదని పేర్కొన్నారు. తనకు వాస్త్రీయమైన కవిత్వాజ్ఞానం లేదనీ, భగవద్దతమైన వరప్రసాదం వల్లనే కవిత్వం చెబుతున్నాని ఆమె అన్నారు. కానీ ఆమె అనేక సంస్కృత, తెలుగు పూర్వకవులను స్తుతించిన విధం చూస్తే ఆమె కు వారి రచనలతో గణనీయమైన పరిచయం ఉండి ఉండాలనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజా చారి, కవిశ్రేష్టుడు వ్యాక్యాత డా. నాయకంటి నరసింహ శర్మ, కవి గాయకుడు విభూది ఈశ్వర్, కళాకారుడు నందిమల్ల దప్పు నాగరాజు, మండ్ల దేవన్న నాయుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు తగవుల వెంకటస్వామి, విశ్వబ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర చారి, సత్యం చారి, గంగాధర్ చారి, వాలివాహన సంఘం నాయకులు వెంకటయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**వెల్దండ, మార్చి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో రూ.5లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కొంగళ్ల జయమ్మ, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్యలు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. కార్యక్రమంలో పడకంటి వెంకటేష్, కృష్ణయ్య, యాదయ్య, రాఘవేందర్, సుధీర్, బాలకృష్ణ, జగదీష్, ఐలెన్, ఆంజనేయులు, సతీష్, రామకృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.

# రైతుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాం

- తక్‌పట్టీలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడితే సహించేదిలేదు
- మార్కెట్ యాడ్ ఛైర్మన్ పలుస రమేష్‌గౌడ్
- పలు అభివృద్ధి పనులకు మార్కెట్ కమిటీ పాలకవర్గం తీర్మానాలు



మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ ఛైరన్ రమేష్ గౌడ్, పాల్గొన్న డైరెక్టర్లు

**వనపర్తి ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** రైతులకు సేవ చేస్తూ వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం చిట్యాల శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డ్‌లో పాలకవర్గం సమావేశం అయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఆవిర్భావం నాటి నుండి పని చేస్తూ వస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వంలో రైతులకు అన్ని విధాలుగా సహాయపడతామని వారికి అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. మార్కెట్‌లోని కొందరు కమీషన్ ఏజెంట్లు రైతులను ఇబ్బందులకు గురి చేయాలని ప్రయత్నిస్తున్నారని మార్కెట్ యార్డ్ తక్ పట్టీలకు బదులు తెల్ల కాగితాలపై రాసి పట్టీలు ఇస్తు న్నారని దీనివల్ల అటు రైతుకు ఇటు ప్రభుత్వానికి నష్టం కలుగుతుందని గేట్ దగ్గర ఒకే రైతు పేరు మీద పలు వాహనాలను నమోదు చేసి మార్కెట్ యార్డ్ లోకి వచ్చిన అనంతరం రైతుల పేర్లు మార్చి టెండర్లు వేస్తున్నారని ఎక్కువ ధాన్యం వచ్చినప్పటికీ తక్కువ ధాన్యాన్ని చూపిస్తూ మార్కెట్ కు వచ్చే ఫీజులో అవకతవకలకు పాల్పడే అవకాశం ఉందని కొందరు కమీషన్ ఏజెంట్లు ఇండ్ల దగ్గరకి రైతులను పిలిపించుకొని అక్కడే తెల్ల పేపర్లపై లెక్కలు రాసి ఇస్తున్నారని మార్కెట్ కు రైతుల వివరాలు తెలియకుండా జాగ్రత్తలు పడుతున్నారని రైతులకు ఇచ్చే చెల్లింపులు మొత్తం కూడా పారదర్శకంగా ఉండే విధంగా మార్కెట్ యార్డ్ తక్ పట్టీలను ఉపయోగించాలని ఆయన కోరారు. అనంతరం మార్కెట్ యార్డ్ మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ ఓహెచ్ఆర్ ట్యాంక్ కు కనెక్షన్ ఇచ్చే విధంగా పనులు చేపట్టాలని పాలకవర్గం తీర్మానం చేసింది. అలాగే మార్కెట్ యార్డ్‌లో మొక్కలకు నీరు పోసే విధంగా పైప్‌లైన్ నిరానమణం చేపట్టాలని మార్కెట్ యార్డ్ పరిధిలోకి వచ్చే గ్రామాల్లో లింకు రోడ్లను అభివృద్ధి చేసి రైతులకు ఉపయోగపడే విధంగా రోడ్లను అభివృద్ధి చేయాలని తీర్మానం చేసినట్లు చైర్మెన్ రమేష్ గౌడ్ తెలిపారు. సమావేశంలో వైస్‌చైర్మెన్ బాలీశ్వర్‌రెడ్డి, కార్యదర్శి లక్ష్మయ్య, డైరెక్టర్లు యుగంధర్‌రెడ్డి, లతీఫ్, గిరి, శివశంకర్, పరంజ్యోతి, తదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు నిర్వహించాలి

### వీసీలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రరెడ్డి





విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త :** ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రరెడ్డి జిల్లాల కలెక్టర్‌లకు సూచించారు. సోమవారం హైద్రాబాద్ నుండి ఇంటర్ బోర్డు అధికారులతో కలిసి ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రతి కేంద్రంలోనూ ఆరోగ్య సిబ్బందిని నియమించాలని, ప్రాథమిక చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారంతో పాటు, పరీక్షలపట్ల విద్యార్థులలో నెలకొని ఉన్న ఆందోళనను దూరం చేసేలా కౌన్సిలింగ్ అందించేందుకు వీలుగా వైద్యారోగ్యశాఖ సహకారంతో ఏర్పాటు చేసిన టెలీమానస్ 14416ను వినియోగించుకోవచ్చని సూచించారు. పరీక్ష సమయాలకనుగుణంగా అన్ని ప్రాంతాలకు తప్పనిసరిగా ఆర్టీసి బస్సులు నడిపేలా చూడాలని, ఈ విషయంలో ఎలాంటిఫిర్యాదులకు ఆస్కారం కల్పించకూడదన్నారు. ప్రతి కేంద్రంలోను తాగునీటి వసతి, సరిపడా ఫర్నీచర్, ఇతర కనీస సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు హాల్‌టిక్కెట్లను నేరుగా వెబ్‌సైట్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. హెచ్‌టిటిపి:// టిఎస్‌బిఐఇ.సిజిజి.జిఓవి.ఇన్ సైట్ ద్వారా హాల్ టిక్కెట్లు పొందవచ్చని సూచించారు. విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ఈనెల 15 నుండి ఏప్రిల్ 4 వతేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు జరగ నున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు 13 పరీక్షా కేంద్రాల ద్వారా 4151 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 5077 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 6 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఏర్పా టు చేశామని, ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులకు కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి అవసరమైన సూచనలు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, తగిన పోలీస్ బందోబస్తుకు ఆదేశించామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ ఎఎన్ఎం, ఆశ వర్కర్ ఉండేలా చర్యలు తీసుకున్నామని పరీక్ష సమయాలకనుగుణంగా అన్ని రూట్లలో విద్యార్థులు సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడిపేలా ఆర్టీసి అధికారులకు సూచనలు చేశామన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్నా, వాటిని పరిష్కరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా రాష్ట్రస్థాయిలో 040 24601010, 040, 24655027 జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నంబర్ 7989170668 ఏర్పాటు చేశామని అన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ సృజన, జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, ఆర్డీఓ రాములు, జిల్లా ఇంటర్‌మీడియట్ అధి కారి హృదయ రాజు, జిల్లా వైద్యారోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి డా. ఇర్షాద్, విద్యుత్‌శాఖ అధికారి, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసి అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు నారాయణపేట జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ వెల్లడించారు. జిల్లాలోని 664 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 05 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు 618 మంది ఓటర్లు 93.92 శాతం పోలింగ్ జరిగినట్లు తెలియజేశారు. ఇందులో పురుషులు 392 మంది తమ ఓటుహక్కు వినియోగించుకోగా 226 మంది మహిళ ఓటర్లు తమ ఓటును వినియోగించు కున్నారు. అత్యధికంగా కోస్గి పోలింగ్ కేంద్రంలో 97.67 ఓటు శాతం నమోదు కాగా అత్యల్పంగా మరికల్ పోలింగ్ స్టేషన్‌లో 88.68 శాతం నమోదైంది. ఉదయాన్నే సిసి కెమెరాల ద్వారా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు సకాలంలో సజావుగా ప్రారంభం అయ్యాయా లేదా అని పరిశీలించి అదనపు కలెక్టర్ అనంతరం జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో పర్యటించి ఓటింగ్ ప్రక్రియ, ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఏమైనా ఛాలెంజింగ్ ఓట్లు నమోదయ్యాయి, ఏమైనా సమస్యలు ఉన్నాయాఅని ఆరాతీశారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయినందున బ్యాలెట్ బాక్సులను ఎస్కార్ట్ సహాయంతో హైదరాబాద్‌లోని రిసెప్షన్ సెంటర్‌కు భద్రంగా చేరవేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేసి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలియజేశారు.

# పీయూలో అలరించిన స్వాగతోత్సవం



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 13, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయంలోని ఎంఏ తెలుగు విభాగాపు విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న స్వాగతోత్సవం అందరినీ అలరించింది. ఈ సందర్భంగా సోమవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ కిషోర్ హాజరయ్యారు. 2008 నుంచి ఇప్పటి దాకా పీయూలో తెలుగు శాఖ లేదన్నారు. ఎన్నో ప్రయత్నాలు చేసిన తర్వాత తెలుగు శాఖ ఏర్పాటు అయ్యిందని తెలిపారు. తెలుగు శాఖ ఏర్పాటు కావడానికి తెలుగు విభాగపు అధిపతి కృష్ణయ్య కఠోర దీక్ష చేశారని గుర్తు చేశారు. విద్యార్థులు బాగా చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈడీ ప్రిన్సిపాల్ బషీర్, ఎంబీఏ విభాగపు అధిపతి అర్జున్‌కుమార్, తెలుగు శాఖ అధ్యాపకులు రవీందర్ గౌడ్, తిరుపతయ్య, రాఘవేంద్ర రావు పాల్గొన్నారు.





నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్
- తెల్కపల్లిలో 97 శాతం పోలింగ్ నమోదు



తెల్కపల్లి పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

**తెల్కపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తహసిల్దార్ కొమ్ము తబితారాణి తెలిపారు. ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ మోతీలాల్, ఆర్డీఓ నాగలక్ష్మిలు సందర్శించినట్లు వారు తెలిపారు. మొత్తం మండలంలో 74 ఓట్లు ఉండగా 72 ఓట్లు పోలైనట్లు వారు తెలిపారు. ఇందులో 54 మంది పురుష ఉపాధ్యా యులు, 18 మంది మహిళా ఉపాధ్యాయులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు వారు తెలిపారు. అందరి సహకారంతో ఎమ్మె ల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు వారు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌కు సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

**గద్వాల ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైద్రాబాద్ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గం పోలింగ్ సందర్భంగా గద్వాల ఎస్పీ కె. సృజన గద్వాల పట్టణంలోని ఎంఎఎల్‌డి కళాశాలలో పోలింగ్ కేంద్రంను జిల్లా ఎస్పీ కె. సృజన సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించి పోలీస్ భద్రతను పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్



**గద్వాల ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** గద్వాల పట్టణ పరిధిలోని శ్రీ చెన్నకేశవ సంగాల పార్కులో ఉన్న మొక్కలను తదితర సమస్యలను మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పార్కు పరిసరాల ప్రాంతంలో ఉన్న మొక్కలకు ఉదయం సాయంకాలం నీరు పోయించాలన్నారు. అదేవిధంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించామన్నారు. ఎండిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో వేరే మొక్కలు నాటాలన్నారు. డ్రిప్ ద్వారా మొక్కలకు నీరు అందేవిధంగా పైప్‌లైన్ మరమ్మతులను చేయాలని అధికారులను ఛైర్మన్ కేశవ్ ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీమన్నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణశెట్టి, వడ్డెకృష్ణ, రిజ్వాన్, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన అయిజ మండల బీఆర్ఎస్ నేతలు



**అయిజ, మార్చి 13 ప్రభాతవార్త :** ఇటీవల భుజం నొప్పితో శస్త్ర చికిత్స చేసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో అయిజ మండల బారాస నేతలు కలిసి పరామర్శించారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన చల్లా వెంకటరామిరెడ్డి కలిసి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చిన్నదేవన్న, వైస్ ఛైర్మన్ మాల నర్సింహులు, మాజీ ఎంపిపి ప్రకాష్‌గౌడ్, మాజీ జడ్పీటిసి చిన్న హనుమంతు, బరాసా సీనియర్ నేతలు ఎక్లాస్‌పురం నరసింహారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌నాయక్, జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులు జమాలుద్దిన్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ మైబు వెంకటేష్, ఖాజా, సింధనూరు బ్రహ్మయ్య, సురెంద్రస్వామి, బింగిదొడ్డి మాజీ సర్పంచ్ రాజు ఉన్నారు.

## ఎంపిపి నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**అయిజ, మార్చి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎక్లాస్‌పురం గ్రామ సమీపంలో కర్ణాటక రాష్ట్రం నుండి శ్రీశైలంకు పాదయాత్రతో వెళ్లే భక్తులకు సోమవారం ఎంపిపి నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం వారి తండ్రి హనుమంత్‌రెడ్డి వారి కుమారుడు యుగంధర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సొంత ఖర్చులతో గతకొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. అలాగే ఈ అన్నదాన కార్యక్రమం ఇలాగే ముమ్మం దు కొనసాగిస్తూ ఉండాలని కర్ణాటక భక్తులు ఆయన కోరారు.